# పర్యావరణవేత్త



రమణజీవి

ఆగస్ట 2078

సాయంత్రం అయిదు కావొస్తోంది.

అబిడ్స్ రోడ్. ఏడెనిమిదేళ్ల పిల్లాడు స్కేటింగ్ చేస్తున్నాడు. ఫర్లాంగు దూరంలో వస్తున్న సైకిళ్ల శబ్దానికి వెనక్కితిరిగి చూసి తిరిగి మళ్లీ తన ఆటలో మునిగిపోయాడు. రోడ్డు మధ్యలో రెండు ఆవులు ఒక గేదె అర్ధ నిమీలిత నేత్రాలతో ఏ జ్ఞాపకాల్నో నెమరేసుకుంటున్నాయి.

''ఇది అబిడ్సంటే నేను నమ్మలేకపోతున్నాను. ఏ సంపూర్ణ సూర్యగ్రహణమో, లేక ఏ కర్ఫ్యూనో ఇది' అంది సైకిల్‌స్టాండ్ వేస్తూ ఓ ఇరవైయేళ్ల యువతి. ఆమె పేరు నీతా. తెల్లటి చుడీదార్‌లోని ఆమె శరీరం బాగా నీరసించి వుంది. ఆ అబిడ్స్‌ని చూసేసరికి అంతవరకు తన తల్లిదండ్రుల ఆచూకీ తెలియక సుళ్లు తిప్పుతున్న లోపలి బాధను కూడా మరిచిపోయింది.

ఆమెతో పాటు వచ్చిన నర్స్ నవ్వింది.

''నువ్వు రెండేళ్లు కోమాలో వుండి ఒక్కసారి చూసేసరికి అలా అనిపిస్తోంది. మాకీ రెండేళ్ల నించి ఇవన్నీ అలవాటై పోయాయి''.

నీతా తలెత్తి చుట్టూ చూసింది. మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్, పెద్దపెద్ద షాపులు అన్నీ ఖాళీగా వున్నాయి. దూరంగా రెండు షాపులు మాత్రం తెరిచి వున్నాయి. బయట మూడు సైకిళ్లు ఆగి వున్న దాన్నిబట్టి లోపల ముగ్గురో నలుగురో కస్టమర్స్ వుండొచ్చని అంచనా వేసుకుంది నీతా.

''అసలు మనుషులేరీ. ట్రాఫిక్...'' ఆశ్చర్యంగా అడిగింది నీతా అరచేతిని ప్రశ్నిస్తున్నట్టు వూపుతూ.

నీతా ఆశ్చర్యపోతుంటే నర్స్ ఉప్పొంగిపోతోంది. అసలిదంతా తన ఘనకార్యమే అన్నంతగా మురిసిపోయింది నర్స్.

''అసలు ఇంకొన్ని విషయాలు చెబితే నువ్వు కిందపడి పోతావ్. ఇప్పుడు ప్రపంచంలో ఒక్క కారుగానీ ఒక్క విమానం గానీ లేదు తెల్సా... అన్నిట్నీ డెస్ట్రాయ్ చేసేశారు. స్క్రాచ్ ..... కచ.... కచా.... ప్రపంచంలో ఇప్పుడు ఎంతమంది మనుషులున్నారనుకుంటున్నావ్?'' చెప్పింది. అరచేతుల్తో కైమా కొడుతున్నట్లు అభినయిస్తూ.

నీతా కళ్లు పెద్దవయ్యాయి.

''జస్ట్ ఆరుకోట్ల చిల్లర. హైదరాబాద్‌లో వుండేది జా... స్ట్ ముప్పయి రెండు వేల మంది. కెన్యూ బిలీవ్'' అంది రంగులు మారుతున్న నీతా మొహం వేపు మెరుస్తున్న కళ్లతో చూస్తూ.

''ఓ...'' అని చిన్నగా కేకేసి గబగబా నడిచి ఓ షాపు మెట్ల మీద కూలబడింది నీత.

నర్స్ కూడా పక్కనే కూచొని నీతా భుజం మీద చెయ్యేసింది.

''ఇప్పుడు డబ్బునేది కూడా లేదు తెల్సా. అందరూ రోజుకు మూడు గంటలు పని చెయ్యాలి. అందరూ అన్ని పనులు చెయ్యాలి. ఈరోజు హాస్పిటల్లో పనిచేస్తే, రేపు చెప్పుల కంపెనీలో... ఎల్లుండి బట్టలు... ఆ తర్వాత... అసలు ఇప్పుడు మతాల్లేవు. దేశాల్లేవు. ప్రభుత్వాల్లేవు... కేవలం మనుషులు... మనుషులు...'' రోజులు పట్టే విషయాల్ని క్షణాల్లోనే చెప్పెయ్యాలని హడావిడి పడిపోతోంది నర్స్.

అయోమయంతో మరింత నీరసపడిపోయింది నీతా.

''ఇట్లా వున్న ప్రపంచానికి అవన్నీ ఎందుకులే గానీ... అసలేం జరిగిందో చెప్పవా! ప్లీజ్''.

''రెండేళ్ల క్రితం ఆ రోజు నవంబర్ సెవెంత్, టూ థౌజండ్ సెవెంటీ సిక్స్...''

***

నవంబర్ 7, 2076

యోగి తన ఫార్మ్‌హౌస్ బయట ఈజీచైర్‌లో కూచుని వున్నాడు. నలభైఏళ్లు దాటిన వయసు. కాటన్ ఫుల్ షర్టు, జీన్స్ ప్యాంటులో సన్నగా పొడుగ్గా వున్నాడు. అతడి కళ్లు తెరుచుకుని వున్నాయి గానీ దేన్నీ చూడ్డం లేదు. వుండిండి పొడుగ్గా పెరిగిన తన వెనక జుట్టును గట్టిగా లాక్కుంటూ ఏదో ఆలోచిస్తున్నాడు.

కొంచెం దూరంలో మేత అందక ఇబ్బంది పడుతున్న కుందేళ్ల ముందు గంప ఎత్తి గడ్డి, తరిగిన కూరగాయల్ని పోశాడు. తదేకంగా చూస్తూ చేత్తో నిమిరాడు వాటిని.

తన కాంపౌండులోనే నిర్మించిన జలాశయాన్ని సమీపించి రకరకాల సైజుల్లో వున్న మొసళ్లని శ్రద్ధగా గమనించాడు.

చేతుల్ని లాల్చీ జేబుల్లోకి దోపుకుంటూ పరిసరాల్ని తల గుండ్రంగా తిప్పుతూ దీర్ఘంగా చూశాడు.

సాయంకాలపు ఆకాశం. గాలికి మెల్లిగా వూగుతున్న పొడవాటి చెట్లు. చెట్లల్లోంచి శ్రావ్యంగా పాడుతున్న ఏవో పక్షులు.

అతడి కళ్లలో వాటన్నిట్నించీ వీడ్కోలు తీసుకుంటున్న భావన.

ఒకసారి వెనక జుట్టును గట్టిగా లాక్కొని కాంపౌండు గేటు బార్లా తెరిచాడు. తరవాత జలాశయం గేటుతీసి వేగంగా మీదికి రాబోతున్న మొసళ్లనించి ఎగిరి దూకి తప్పించు కున్నాడు. ఫాంహౌస్‌లోకి ప్రవేశించి తలుపులు మూసుకున్నాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న జంతువులన్నిటికీ విశాల ప్రపంచంలోకి తలుపులు తెరిచిన యోగి.

లోపలికి నడిచి నేలమీది ఓ రహస్య ద్వారాన్ని ఎత్తి భూ గృహంలోకి దిగాడు.

సెల్లార్‌లో పెద్దపెద్ద యంత్రాలు కట్టేసిన ఏనుగుల్లా వున్నాయి. పెద్ద చిక్కుముడిలా అల్లుకున్న ఏవేవో పైపులు, సర్క్యూట్లు! విశాలమైన గోడమీద ఎలక్ట్రానిక్ ప్రపంచ పటంలో కొన్ని వేల నక్షత్రాలు మినుకుమినుకుమంటున్నాయి. రౌండ్ ద క్లాక్ బేకప్‌తో జయింట్ కంప్యూటర్స్ పని చేస్తున్నాయి.

అట్లాంటి వాతావరణమున్నట్టు ఎవరికీ చివరికీ యోగి భార్యకి కూడా తెలీదు.

సిస్టమ్స్ అన్నిట్లో ప్రాసెసింగ్ జరుగుతోంది. ఓసారి వాచీ చూసుకుని–

ఒక మూల టేబిల్‌మీద వున్న ఫ్లాస్క్ తెరిచి పొగలు కక్కుతున్న కాఫీ మగ్గునిండా వొంపుకుని రివాల్వింగ్ ఛైర్‌లో కూచుని టేబిల్ మీదున్న సిస్టంలో 'సేవియర్' అనున్న వీడియో ఫైల్‌ని ఓపెన్ చేశాడు.

మానిటర్‌లో యోగి ప్రత్యక్షమయ్యాడు.

''గుడ్‌మాణింగ్ ఫ్రెండ్స్. నా పేరు మీకక్కరలేదు. నాక్కూడా అక్కర్లేదు. ఎందుకంటే మనల్ని వేరుచేసే అనేక అంశాల్లో పేరు కూడా వొకటి.''

''నేనొక పర్యావరణవేత్తను, నేను ప్రకృతిని ప్రేమిస్తాను. అంటే అడవుల్ని, సముద్రాల్నీ, ఆకాశాన్నీ, జంతువుల్నీ, మిమ్మల్నీ, నన్ను ప్రేమి



## అమ్మ గురించి ఇప్పుడే తెలుసుకొన్నా....!

'జోష్' హీరోయిన్, నిన్నటి అందాల తార రాధ కూతురు కార్తీక మీదే అందరూ దృష్టి కేంద్రీకరించారు. 'జోష్' అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయినా, హీరోయిన్‌గా కార్తీకకు మంచి గుర్తింపే వచ్చిందని అంటున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కార్తీక మాట్లాడుతూ, తనకు పరిశ్రమ గురించి, ఇంతకు ముందు అసలు ఏమీ తెలియదని, ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నానని చెప్పింది. చెన్నయ్ వచ్చే వరకూ 'అమ్మ గొప్పతనం' గురించి నాకేమాత్రం తెలియదు అని అమాయకంగా చెబుతోంది కార్తీక. 'అమ్మ నటి అని మాత్రమే తెలుసు అంటోంది. చెన్నయ్ వచ్చిన తరువాతే అమ్మ గొప్పతనం తెలిసిందని చెప్పింది. నటన అన్నది అమ్మ నుంచి తనకు వారసత్వంగా వచ్చి ఉంటుందని అన్నది. 'సినిమాల్లోకి రాకముందే నేను సంగీతం, డ్యాన్స్ నేర్చుకున్నాను. డ్యాన్స్ కన్నా నాకు పాడడం అంటేనే చాలా ఇష్టం. ఎప్పటికైనా సినిమాలో పాడాలన్నదే నా ధ్యేయం. మంచి బ్యానర్, మంచి సినిమా అయితే అమ్మ సలహాతో పాడతాను' అని స్పష్టం చేసింది.

స్తాను. ఇప్పుడు నేను చేస్తున్న పని అత్యంత ప్రేమతో, బాధ్యతతో చేస్తున్నాను గ్రహించండి. ఈ పని విజయవంతం కాకపోవచ్చు. ఎందుకంటే చాలినన్ని పరీక్షలు చెయ్యలేకపోయాను. కారణం ఇది మనుషుల మరణానికి సంబంధించిన ప్రయోగం! చాలమటుకు నా వూహాశక్తి మీదే ఆధారపడింది. ఒకవేళ ఇది ఫెయిలయినా నా ఆలోచనలు సరైనవని మీకనిపిస్తే మరెవరైనా దీన్ని కొనసాగించి ఈ భూగోళాన్ని కాపాడండి. ఎందుకంటే ఈ ఆపరేషన్ పూర్తయిన మరుక్షణం ఈ లాబ్‌తో పాటు నేనూ ముక్కలైపోతాను. కారణం నేను సృష్టించబోతున్న కొత్త ప్రపంచం నాకోసం ఏ మాత్రం కాదని నిన్ను నేను వొప్పించుకోవాల్సిన అవసరం వుంది. నాకు...''

ఇంతలో దూరంగా వున్న మాస్టర్ కంప్యూటర్ లోంచి అలెర్ట్స్ రావడం ప్రారంభించాయి.

యోగి మగ్గుతో సహా మాస్టర్ కంప్యూటర్ని సమీపించి కమాండ్స్ ఇవ్వడం ప్రారంభించాడు కాఫీని చప్పరిస్తూ.

సేవియర్ అన్న పెద్ద పెద్ద అక్షరాలు ప్రత్యక్షమయ్యాయి.

సేవియర్!

గట్టిగా గాలి పీల్చి వొదిలాడు.

వైరస్‌కి పెట్టుకున్న ముద్దు పేరు సేవియర్. అది తయారయిన రోజు సంతోషించాలో, దుఃఖించాలో తెలీని అయోమయానికి గురయ్యాడు.

సేవియర్ సెల్‌ఫోన్ తరంగాలతో పాటు ఎక్కడికైనా ప్రయాణించగలదు. అవతల వాళ్లు ఆ ఫోన్‌కాల్‌ని రిసీవ్‌చేసుకున్న మరుక్షణం వాళ్లతో పాటు అరకిలోమీటరు వ్యాసంలోని మనుషులంతా నర్వస్ బ్రేక్‌డౌన్‌తో క్షణాల్లో మరణిస్తారు. ఆ తర్వాత మరి కొద్ది క్షణాల్లోనే ఆ వైరస్ కూడా నిర్వీర్యమైపోతుంది. మిగిలిన మనుషులకు ఎలాంటి ప్రమాదమూ లేకుండా.

ప్రపంచ వ్యాప్తంగా సెల్‌ఫోన్ నంబర్లు సేకరించడంలో పర్యావరణ వేత్తగా అతడి నేపథ్యం ఎంతో తోడ్పడింది.

ప్రపంచంలోని అన్నిప్రాంతాల్లో ఈ ఆపరేషన్ జరుగుతుంది. ఉపగ్రహ కేంద్రాల్లో, అణు కేంద్రాల్లో, యాంటి బయటిక్స్ సంస్థల్లో, గ్యాస్ బేసిన్స్ వంటి సంస్థల్లో కీలకమైన పనులు చేసే శాస్త్రవేత్తలను ఈ మారణకాండ నించి మినహాయించాడు యోగి. వాటిని నిర్వీర్యం చేయడానికి వాళ్లు జీవించి వుండక తప్పదు.

నిజానికి పదేళ్ల కిందటే ఈ వైరస్‌ని తయారు చేశాడు యోగి. అప్పుడు ప్రపంచం రెండు దేశాలుగా విడిపోయి మూడో ప్రపంచ యుద్ధానికి సిద్ధపడుతోంది. ఐక్యరాజ్య సమితి కూడా చేతులు ఎత్తేసింది.

మేం లేక పోయినా ఫర్వాలేదు. అవతలి వాళ్లు మాత్రం వుండకూడదని బరితెగించింది ప్రపంచం.

ఈ యుద్ధంతో ఏ మాత్రం సంబంధంలేని కోట్లాది స్వదేశీ ప్రజలే తిరస్కరించడంతో చివరికి తల వొంచింది బలిసిన ఆంబోతుల్లాంటి నాయకగణం.

యుద్ధం ఆగిపోవడంతో యోగి కూడా ఆగిపోయాడు.

అయితే ఆ సంతోషం ఎక్కువకాలం నిలవ




లేదు. చంద్రుడి మీద కాలనీల ఏర్పాట్లకు తీవ్ర ప్రయత్నాలు మొదలయినప్పుడు తిరిగి సేవియర్‌ని తలుచుకున్నాడు యోగి.

మనిషి ఇంకా ఎన్ని గ్రహాల్ని నాశనం చేస్తాడు?

మనిషి దౌర్జన్యాన్ని ఆపక తప్పదు! వాడి వికృతదాహాల్ని నిర్మూలించక తప్పదు. యిది నిజంగా ముందుకు పోవడమేనా? యింత ఆకలిని యింత విషాదాన్ని వెనకబెట్టుకుని.

ఆ రోజు మధ్యాన్నమే ఓ ధృడ నిశ్చయానికి వచ్చేశాడు.

వేడెక్కుతున్న సేవియర్ మెషిన్ మీద చెయ్యేశాడు. టెంపరేచర్ రీడ్‌చేసి వాచీ చూసుకున్నాడు. మధ్యాహ్నం రెండు గంటలకి వైరస్ ప్రాసెసింగ్ మొదలయింది. మొత్తం డ్యురేషన్ ఆరు గంటలా ముప్ఫయ్యయిదు సెకండ్లు.

ఇందాకటి రివాల్వింగ్ ఛెయిర్‌లో కూచుని తన వీడియోని చూడ్డం ప్రారంభించాడు.

''మనిషి చంద్రున్లో కాలనీలు నిర్మించడం ద్వారా ఏం జరుగుతుందో తెలుసా. నేను సామాజిక శాస్త్రవేత్తను కాదు. వృక్ష శాస్త్రవేత్తను అయినా వూహించగలను.

ఏం జరుగుతుందంటే.

డబ్బున్న వాళ్లంతా చంద్రున్లోకి షిఫ్టయి పోతారు. వూరికే పోతే ఫర్వాలేదు. భూమిని ఒక పాడుబడిన ఇల్లులా చేసిపోతారు. ముందు ముందు ఒక ప్రయోగశాలగా మారినా ఆశ్చర్యం లేదు. ఇక్కడున్న వాళ్లని మనుషులుగా గుర్తించడం పూర్తిగా మానేస్తారు. ఇప్పటికే ఆ పని చేశారు.

ఇంకొక విషయం –

అపారమైన జలరాశుల్లో, అనన్యమైన అరణ్యాలతో, అద్భుతమైన వాతావరణంతో కళకళలాడే ఈ భూమినే నాశనం చేసినవాడు చంద్రుణ్ణి నాశనం చెయ్యడం ఎంతసేపు? నిజానికి వీడికి గ్రహాలనించి గ్రహాలకు ఎగరడానికి అర్హత వొచ్చేది ఇప్పుడున్న భూమిని బాగు చేసుకున్నప్పుడు మాత్రమే. మానవ సమాజాన్ని సంతోషవంతంగా తీర్చిదిద్దు కున్నప్పుడు మాత్రమే...''

అంతలో అలారం పెద్దగా మోగింది. యోగి వీడియో ఫైల్ క్లోజ్ చేసి నిదానంగా హెల్‌మెట్ లాంటిది తగిలించుకున్నాడు.

మెషిన్ లివర్‌ని రెడ్‌లైట్ వెలిగిందాకా పైకి కిందకి పంప్‌చేసి, సిస్టమ్ ముందు కూచున్నాడు. గబగబా కొన్ని కమాండ్స్ ఇచ్చాడు. కాసేపటికి సేవియర్ రెడీ అన్న పెద్ద పెద్ద అక్షరాలు ఆరిపోతూ వెలుగుతూ దర్శనమిచ్చాయి.

'లోడ్ కాల్స్' అని టైప్ చేసి వెనక్కి వాలి కూచున్నాడు. కాసేపు అడ్డంగా వున్న బాక్స్ ఎర్ర రంగుతో నిండుతోంది. అంటే కొన్ని వేల ఫోన్ నెంబర్లు డయలింగ్ కోసం సిద్ధమవుతున్నాయి.

'కాల్' అన్న ఎర్ర అక్షరాలు మానిటర్ మీద ప్రత్యక్షమయ్యాయి. ఎంటర్ నొక్కితే వందల కోట్ల మానవులు క్షణాల్లో ఈ లోకాన్ని వీడిపోతారు.

'అంటే చాలా శరీరాల్లో మనిషి జీవించడం మానేస్తాడు. అంతే! మనిషి వుంటాడు. పురాతనమైన మనిషి వుంటాడు' గొణుక్కున్నాడు యోగి. 'నేను కేవలం మనిషిని ఎడిట్ చేస్తున్నాను'

ఎంటర్ బటన్ మీదికి అతడి సన్నగా, దృఢంగా వున్న మధ్య వేలు వెళ్లింది.

తల తిప్పి గోడనిండా విస్తరించిన ప్రపంచపటంలో మినుకుమినుకు మంటున్న లక్షల తారలవేపు ఓసారి చూశాడు. ఆ తారలన్నీ క్షణాల్లో ఆరిపోబోతున్న ఫోన్ వినియోగ దారులు.

ఓసారి దీర్ఘంగా గాలి పీల్చి ఎంటర్‌ని శబ్దమొచ్చేలా గట్టిగా కొట్టేడు. ఆ పరిసరాల్లో వొచ్చిన చివరి శబ్దం అదే.

అయిదు నిమిషాల తర్వాత ఆ లాబ్ పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఆ విధంగా ప్రపంచం వుండడం కోసం ప్రపంచాన్ని వీడిపోయాడు నోబుల్ బహుమతిని తిరస్కరించిన ప్రఖ్యాత పర్యావరణవేత్త యోగి.




***

''అతడెవరో గానీ నిజంగా ప్రేమించాడు'' నేల వైపు చూస్తూ నిట్టూర్చింది నీతా.

అబిడ్స్ ఆకాశంలో పక్షుల్ని చూస్తూ 'కొత్త అక్షరాలు ఎగరబోతున్నాయి' అనుకుంది.

***

ఆ తర్వాత మనుషులు ప్రపంచాన్ని కొత్త ఇంటిలాగా సర్దుకున్నారు. అప్పుడే కొన్న తాజా పుస్తకాలకు అట్టలు వేసుకున్నట్టు కొత్త కొత్త నియమాల్ని పెట్టుకున్నారు. మతాలు, దేవుడు వాసన లేకుండా జాగ్రత్తపడ్డారు. ప్రపంచమంతా చిన్న చిన్న కాలనీలు ఏర్పడ్డాయి. కాలనీ చుట్టూ వ్యవసాయ క్షేత్రాలతో కలుపుకుని పెద్ద కోటగోడలూ, కందకాలు వెలిశాయి. జంతువులు కాలనీల్లోకి ప్రవేశించకుండా, మాస్ ప్రొడక్షన్‌ని సంపూర్ణంగా నిషేధించారు. అన్నీ చేతుల్తో తయారుచేసుకోవాల్సిందే.

***

నీతా, నర్స్ టీవీ ముందు కూచున్నారు. నీతాకి అతణ్ణి చూడాలని చాలా కుతూహలంగా వుంది. నర్స్ డీవీడీ ఆన్ చేసింది.

టీవీ తెర మీద యోగి ప్రత్యక్షమయ్యాడు. నీట్‌గా ట్రిమ్ చేసుకున్న గడ్డం. మెరుస్తున్న కళ్లు. కళ్లల్లో కనీకనపడని తడి.

''ఇప్పుడు మీరు తిరిగే నేల మీది ప్రతి అంగుళమూ ఎంతోమంది ఖాళీ చేసి ఇచ్చిన చోటని గుర్తుంచుకోండి.. ఎప్పుడూ శ్రమకి ప్రతీక (సింబల్)గా డబ్బు అనే విష పదార్థం తయారయిందో అప్పుడే మానవ వినాశనం మొదలయిందని గ్రహించండి''

అనే మాటలతో మొదలైన యోగి ఉపన్యాసం కొనసాగుతుండగానే నర్స్ పొరపాటున రిమోట్ నొక్కడంతో ఏదో టీవీ ఛానల్ వచ్చింది. న్యూస్ అనౌన్సర్ చెబుతోంది.

'ఈ కొత్త ప్రపంచంలో మొట్టమొదటి నేరం' హెడ్డింగ్. 'తనని ప్రేమించలేదని పద్నాలుగేళ్ల బాలికను బ్లేడుతో గాయపరిచిన యువకుడు...'

నీతా గట్టిగా నిట్టూర్చింది. 'ఈ ప్రపంచానికి సేవియర్లతో అవసరం ఇప్పట్లో తీరేలా లేదు' అనుకుంది బరువుగా.

(చిన్నప్పుడు చారి, వెంకటేష్‌లతో కలిసి కొన్ని సంవత్సరాల పాటు ఆదర్శ ప్రపంచం గురించి నిరవధికంగా కన్న 'త్రిపుర' (ముగ్గురి కలల దేశపు పేరు) స్వప్నాన్ని ఈ రకంగా అక్షరబద్ధం చేయాల్సొచ్చిన అగత్యానికి ఒక నిట్టూర్పుతో..)

★


రమణజీవి
9951618021